

అంగన్వాడీ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఒకటో అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం ఎంపీపీ బాలరాజ్ రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ రమణారెడ్డి పరిశీలించారు. అంగన్వాడీలో పిల్లల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. వారికి నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచించారు కార్యక్రమంలో సర్పంచ్ వసంత శ్రీనివాసులు సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్, కో ఆప్షన్ నెంబర్ మన్నన్, అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్ జ్యోతి , తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 మంగళవారం7 ఫిబ్రవరి 2023

డిస్ట్రిక్ ట్రైనింగ్ సెంటర్ సందర్శన

నవతెలంగాణ -మహబూబ్ నగర్

ట్రైనింగ్ నిమిత్తం రాబోయే పోలీస్ కానిస్టేబుల్స్ కోసం డిస్ట్రిక్ ట్రైనింగ్ సెంటర్ జడ్చర్ల నందు వసతులు (బ్యారాక్స్, మంచినీటి సదుపాయం, క్లాసురూమ్స్, వంట గదులు, డైనింగ్ హాలు, గ్రౌండ్ మరియు ఇతములు) సక్రమంగా ఉన్నాయో లేదో అని ఎస్పీ తనిఖీ చేశారు, ప్రస్తుతం వున్న సదుపాయాలను అన్నింటిని సిద్ధం చేయమని డీటీసీ ఇన్స్పెక్టర్ వీరస్వామి కి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్.పి రాములు గారు, డీఎస్పీ, ఆదినారాయణ,డీటీసీ ఇన్స్పెక్టర్ వీరస్వామి, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు

ఊరటనివ్వని తెలంగాణ బడ్జెట్

- రుణం రాదు.. మాఫీ కాదు
- సాగునీటి స్వర్ణయుగం సరే... ప్రాజెక్టులు పూర్తి ఎన్నడు
- డబుల్‌బెడ్ రూములకు మొండిచెయ్యి
- కృష్ణా నీటిలో రాని వాట
- పలు పార్టీల విమర్శలు



బడ్జెట్ పేదలకు బరోసా కల్గించాల్సి ఉంది. అయితే మొన్నటి కేంద్ర బడ్జెట్ సోమవారం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో పేదలకు ఏమాత్రం ఊరట కల్గించడం లేదు. రాష్ట్ర బడ్జెట్ విషయంలో ఎటువంటి ప్రజా ప్రయోజనాలను కల్పించలేదు. సాగునీటిని కల్పించి స్వర్ణయుగం చేస్తామని చెబుతూనే... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పలేదు. నిర్మాణం కోసం సరిపడే నిధులు సైతం కెటాయించలేదు. తెలంగాణ బడ్జెట్ చూస్తుంటే బ్యాంకుల నుండి కొత్త రుణం రాదు.. ఉన్న అప్పు మాఫీ కాదు అన్నట్లుగా ఉంది. లక్ష రూపాయల రుణమాఫీ కావాలంటే బడ్జెట్‌లో 26 వేల కోట్ల నిధులను కెటాయించాల్సి ఉంది. 6 వేల మూడు వందల కోట్లు కేటయించిన ఏమూలకు సరిపోవు. సాగు నీటితో స్వర్ణయుగం వచ్చిందని చెబుతున్న పాలకులు కృష్ణ నదిలో వాటా తేల్చలేని దయనీయ స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా ఆవాసాలు లేని పేదలకు ఇల్లు లేనివారికోసం చేపట్టే డబల్ ఇళ్ల కోసం నిధులు ఏమాత్రం సరిపోవు. పాలమూరు లాంటి వలసల జిల్లాకు తెలంగాణ బడ్జెట్ ఏమాత్రం ఊరట ఇవ్వలేదని పలు పార్టీలు, ప్రజాసంఘాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. అసలు రుణమాఫీ చేస్తారో లేదో స్పష్టత ఇవ్వలేదు.ముఖ్యంగా రెండు పడకల గదుల నిర్మాణం కోసం 7890 కోట్లు కెటాయించారు.ఇప్పుడు కెటాయించిన బడ్జెట్ హాస్యాస్పదంగా ఉంది. ఇక సంక్షేమం కోసం 10380 కోట్లు కెటాయించారు.ప్రధానంగా కృష్ణ నీటిని ఉపయోగించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వ్యవసాయానికి అంతంత మాత్రమే



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశనే మిగిలించింది. ముఖ్యంగా రుణమాఫీ చేస్తామని 2018 ఎన్నికలలో మేనిఫెస్టోలో చేర్చారు. నాలుగు సంవత్స రాలు పూర్తీ అయిన అది పాక్షికంగానే అమలు అవుతున్నది. ఇప్పటి బడ్జెట్లోనైనా పూర్తిస్థాయిలో నిధులు కేటాయి స్తారేమోనని రైతులు ఆశపడ్డారు. రూ. 26 వేల కోట్లు అవసరం ఉండగా 6వేల మాత్రమే కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వం నిదర్శనం. డబల్ బెడ్ రూములు రైతుబంధు సంక్షేమ పథకాలకు అధిక నిధులు కేటాయించి జిల్లా ప్రజలను ఆదుకోవాలి.

ఎండి జబ్బార్,
వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

నెరవేరని సొంతింటి కల



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్ వల్ల పేదలకు ఉపయోగం ఏమీ లేదు.ముఖ్యంగా ఆవసాలు లేని వారి కోసం ఇల్లు నిర్మించడానికి నిధులు తగ్గించారు. 7890 కోట్లు ఏమూలకు సరిపోవు. మొన్న కేంద్రం నిన్న రాష్ట్ర బడ్జెట్ పేదలకు నిరాశ మిగిల్చింది. ఇప్పటికైనా బడ్జెట్ మరోసారి పరిశీలించి గ్రామాలలో మౌళిక వసతుల రూపకల్పన కోసం అధిక నిధులు కెటాయించి అభివృద్ధిచేయాలి.

ఉప్పల వెంకటేష్
ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్

హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వం రాజీనామా చేయాలి.

కుమార్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

ఎన్నికల్లో కల్లిబొల్లి కథలు చెప్పి గెలిచారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలను వంచన చేసినట్లే.. అందుకే హామీలు అమలు చేతకాకపోతే ప్రభుత్వం నుంచి వైదొలగాలి. తెలంగాణ రాష్ట్రం వస్తే.. యువతకు ఉద్యోగాలు వస్తాయని నమ్మరు. ఇప్పటి వరకు నోటిఫికేషన్లు తప్ప అమలు కావడం లేదు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయాలి. లేకుంటే వెంటనే రాజీనామా చేయాలి. బడ్జెట్ చూస్తుంటే సంక్షేమ పథకాలకు తిలోధకాలు ఇచ్చినట్లుగా కనిపిస్తోంది.

భ్రమలో తేలియాడే బడ్జెట్

మహబూబ్‌నగర్ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి ఎ. రాములు



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు 2023-24 సంవత్సరాలకు గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ 2,90,296 కోట్లతో భారీగా చూపించారు. గత 8 సంవత్సరాల బడ్జెట్‌ను పరిశీలిస్తే కేటాయింపులు భారీగా ఉంటున్నాయి. వాస్తవ వ్యయం కేటాయింపులకు ఖర్చులకు పొంతన లేకుండా ఉంది. ఈ బడ్జెట్ కూడా అలానే ఉండబోతుంది. రాష్ట్రంలో విపరీతంగా రుణాలు పెరుగుతున్నాయి. రాష్ట్ర స్థూల ఉత్పత్తికి రుణభారం 24శాతంగా ఉంది. ఒకవైపు కేటా యింపులు ఖర్చు లేకపోగా రుణాలు మాత్రం విపరీతంగా పెరుగుతున్నది. ప్రతి సంవత్సరం రివైజ్డ్ బడ్జెట్ లో తగ్గింపు భారాన్ని దళిత,గిరిజన, బీసీ,మైనారిటీ, మహిళా, విద్యా, వ్యవసాయ శాఖ, గ్రామపంచాయతీలకు తగ్గించి సర్దుబాటు చేస్తున్నారు. వెనకబడిన ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర అడ్డంకులను సాగుగా చూపి దీని కేటాయింపులు అంతంత మాత్రమే చేసి ఈ ప్రాజెక్టు నత్త నడకన సాగేందుకు కారణం అవుతుంది. కావున ఈ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలి.

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

దేశానికి తెలంగాణ బడ్జెట్ ఆదర్శం



సోమవారం హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశానికే ఆదర్శంగా ఉంటుంది. అన్ని రంగాలకు సమంగా నిధులు ఇవ్వడంలో కేసీఆర్‌కు మించిన వారు లేరు. సాగు నీట రంగానికి పెద్ద పీట వేశారు. సంక్షేమం, వృత్తిదారులు, టూరిజం, ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో కేసీఆర్ ఇతర సిఎంలకు ఆదర్శంగా నిలుస్తారు. ఇక్కడ అమలు చేస్తున్న అనేక పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆధర్యంగా నిలుస్తాయి. అందుకే ఇప్పుడు దేశ ప్రజలు కేసీఆర్‌ను స్వాగతిస్తున్నారు.

జక్క రఘునందన్‌రెడ్డి ,
డీసీసీబీ డైరెక్టర్ ఉమ్మడి మహబూబ్‌నగర్

మాటలకు చేతలకు పొంతన లేదు



కేసీఆర్ చెబుతున్న మాటలకు కెటాయిస్తున్న బడ్జెట్‌కు ఎటువంటి పొంతన లేదు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలున్నాయి. వాటి పరిష్కారం కోసం బడ్జెట్‌లో నిధుల ప్రస్తావన లేదు. అనేక రంగాలకు నిధులు తగ్గించారు. ముఖ్యంగా రుణమాఫీ విషయంలో ఎందుకు నాన్చుడు దోరణి అవలంబిస్తున్నారో తెలియడం లేదు. 26 వేల కోట్లు అవసరం ఉంటే కేవలం ఆరు వేల కోట్లు ఏమూలాకు సరిపోతాయి.

సంజీవ్‌ముదిరాజ్ ,పీసీసీ కార్యదర్శి తెలంగాణ

తెలంగాణ బడ్జెట్ అంకెల గారెడి

వంగ లక్ష్మన్‌గౌడ్, జనసేన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు



తెలంగాణ ప్రజలు ఎన్నో కలలు కన్నారు. రాష్ట్రం వస్తే.. ఇక్కడి ప్రజలు బాగుడతారని ఆశపడ్డారు. నీళ్ల లేవు, నిధులులేవు. ఉపాధి ఊసే లేదు. తెలంగాణ రాష్ట్రం వస్తే... పరిశ్రమల కారిడార్ అన్నారు. ఇప్పుడేమయ్యింది. నిరుద్యోగులు ఉపాది లేక వలసలు పోతున్నారు. రైతులకు రుణమాఫి , నిరుద్యోగులకు బృతి ఇస్తామన్నారు. మరెమయ్యింది. ఎన్నికల మానిఫేస్టోలో చెప్పిన హామీల అమలు చేయకపోతే కోర్టును ఆశ్రయిస్తాం.

డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ఎంతో ఉపయోగం

- రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ బుయాన్



నవతెలంగాణ -మహబూబ్ నగర్

నిరుపేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడంలో డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ బుయాన్ అన్నారు. సోమవారం అయన హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని గుర్తించిన 16 జిల్లాలలో ఏర్పాటు చేసిన ఫ్రీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ను వర్చువల్ పద్ధతి ద్వారా ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 16 జిల్లాలలో మహబూబ్ నగర్ జిల్లా కూడా ఒకటి. జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జడ్జ్ ఎస్. ప్రేమావతి, జిల్లా కలెక్టర్ జీ.రవినాయక్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, మొదటి అదనపు సెషన్స్ జడ్జి బి.శ్రీనివాసులు, ఫ్యామిలీ కోర్టు మరియు మూడవ అదనపు సెషన్స్ జిల్లా జడ్జి నీరజ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.కే పద్మావతి, లీగల్ సర్వీసేస్ అథారిటీ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సంధ్యారాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శ్రీదేవి ఎక్సైజ్ కోర్ట్ , 2 వ ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి కె .శిరీష, బార్ ఆసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అనంతరెడ్డి, ప్రభుత్వ న్యాయవాది జీ .మనోహర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జనార్ధన్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘుపతి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యోగేశ్వర్ రాజు యాదవ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె మల్లారెడ్డి, రాజేష్ తదితరులు ఉన్నారు.

స్వరన్ వివాహ వేడుకలకు రావాలి



నవ తెలంగాణ- రాజాపూర్

జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అబ్బాయి స్వరన్ ,రోష్ని ల ఈనెల 8న నిర్వహించనున్న వివాహ వేడుకకు,12న జడ్చర్ల లో నిర్వహించే విందుకు ఖానాపూర్ గ్రామంలో గ్రామ పెద్దలు, కార్యకర్తలు,గ్రామస్తులు అందరు తప్పక రావాలని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

రాయపల్లిలో మహా పడిపూజ

నవ తెలంగాణ బాలానగర్

రాజాపూర్ మండలం రాయపల్లి గ్రామంలోని దుర్గామాత ఆలయం వద్ద సోమవారం నిర్వహించిన రాయపల్లి శివ స్వాముల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు మాజీ సర్పంచ్ కిష్టారం సరోజమ్మ గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి వాసుదేవా చారి, ఏఎంసీ డైరెక్టర్ కిష్టారం మల్లేష్ గౌడ్, సర్పంచ్ గంగాధర్ గౌడ్, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, వెంకట్ రెడ్డి, మల్లేష్ గౌడ్, మహేష్ గౌడ్, సంజీవ గౌడ్, భాస్కర్ గౌడ్, ఉదేష్ గౌడ్, మాధవ రెడ్డి, హర్షవర్ధన్ గౌడ్, నవీన్ గౌడ్, యాదయ్య, కురువ జంగిలయ్య, సందీప్ గౌడ్, కురువ భీమయ్య మల్లేష్ శివ స్వాములు ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలి



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో బీజేపీ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా నాయకులు ఎస్ పి వెంకటేష్ కార్యకర్తలకు సూచించారు సోమవారం మండల పరిధిలోని నాయనోని పల్లి గ్రామంలో పార్టీ ముఖ్యంగా కార్యకర్తల సమావేశం డాక్టర్ వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడారు. గతంలో మండలంలో బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీ ఇచ్చిందని అన్నారు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వివరించాలని అన్నారు బూతు స్థాయి మండల స్థాయి సంఘాలు పటిష్టంగా పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంజయ్య కొండా బుచ్చిరెడ్డి రాజు సుదర్శన్ రెడ్డి చెన్నయ్య శ్రీనివాస్ రెడ్డి కావలి శ్రీనివాస్ మోహన్ బూత్ స్థాయి సంఘాల అధ్యక్షులు శక్తి సంఘాల నాయకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు

వికలాంగుల సంక్షేమంకు నిధులు కేటాయించని రాష్ట్ర ప్రభుత్వం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించలేదని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంకు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్షం చేసిందని వారు అన్నారు. 2,90,396 వార్షిక బడ్జెట్లో రెవెన్యూ వ్యయం 2,11,685 కోట్లు ప్రతిపాదించింది.రెవెన్యూ వ్యయంలో 2016 లో చట్టం ప్రకారం 5 శాతం నిధులు అంటే 10,584.25 కోట్లు గత సంవత్సరం 89 కోట్లు మాత్రమే కేటాయించింది. కానీ ఈ బడ్జెట్లో 20 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం కోసం ఎందుకు నిధులు కెట్టాయించలేదు.మానసిక వికలాంగుల సంరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నరో బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు లేదు.44.12 లక్షల మందికి ఆసరా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కేవలం 12,000 కోట్లు కేటాయించింది.ఈ సంవత్సరం మంజూరు చేసిన 8,96,592 పెన్షన్లకు ఈ బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదు.ఆసరా పెన్షన్లు లబ్ధిదారుల సంఖ్య పెంచిన ప్రభుత్వం బడ్జెట్లో నిధులను ఎందుకు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అంకెల గారడీ మాటలతో వికలాంగులను మోసం చేయడానికి కంకణం కట్టుకుంది. బడ్జెట్ సవరించి వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

కంటి వెలుగు పేదలకు వరం : ఎంపీపీ



నవతెలంగాణ -హన్వాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం పేదలకు ఒక వరం లాంటిదని ఎంపీపీ బాలరాజ్ పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో సర్పంచ్ నీరటి వసంత శ్రీనివాసులు ఆధ్వర్యంలో కంటి వెలుగు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బాలరాజ్ రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ రమణారెడ్డి ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తహసీల్దార్ శ్రీనివాసులు సింగిల్విండ వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అనంతరం ఎంపీపీ బాలరాజ్ మాట్లాడుతూ నేడు చిన్న వయసు నుండే కంటిచూపు కనబడకుండా ఇబ్బందులు ఏర్పడిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు పేదలు కంటి పరీక్షలు చేసుకోవాలని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే వేల డబ్బులు ఖర్చు అవుతున్నాయని తెలిపారు. దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 18 ఏళ్ల పైబడిన వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సూపర్వైజర్ రవికుమార్, ఈవోపీఆర్డి వెంకట్‌రెడ్డి, ఏఎన్ఎం విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, అరుణ, శారద, ఆశా కార్యకర్తలు వనజాక్షి ,కౌసల్య, సునీత,అరుణ, సుమతమ్మ,పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ ,రామ్మోహన్ రెడ్డి ,ఐకెపి సిబ్బంది టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంతక్రియాలకు ఆర్థిక సహాయం అందజేత



బాలానగర్ : మండల కేంద్రంలో మూడు రోజుల క్రితం సాకలి చంద్రమ్మ మృతి చెందారు.చాకలి నర్సింలు కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా నిలిచిన బాలానగర్ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి కుటుంబాన్ని పరామర్శించారు.బాలానగర్ మండల కేంద్రంలో బీసీ కాలనీ నివాసి చాకలి నర్సింలు (65) ఆదివారం సాయంత్రం మరణించారు. మూడు రోజు ల క్రితం నర్సింలు భార్య చంద్రమ్మ మృతి చెందగా తీవ్ర మనస్థాపానికి గురైన నర్సింలు నిన్న సాయంత్రం హఠాత్తుగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నేత,?బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి అంతక్రియాలకు 5000/- రూపాయిలు ఆర్థిక సహాయం చేశారు.ఆటో యూనియన్ వర్కర్స్ పదివేల రూపాయలు మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి 10 వేల రూపాయలను దహన సంస్కరణ కోసం కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మాజీ మండలాధ్యక్షులు యాదగిరి గౌడ్ రజక సంఘం అధ్యక్షుడు రాములు ,రాజపురం రంగయ్య రవికుమార్ ,వెంకటేష్,భాగం యాదయ్య,పోల్దాస్ లక్ష్మయ్య ,యువకులు భాస్కర్ గౌడ్,శ్రీకాంత్, రాము,రమేష్, నరేందర్ రెడ్డి, మాక్బుల్, శ్రీశైలం, నర్సింహ,మల్లేష్, బిజ్జా శివ,కళ్లెం శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలో ఖానాపూర్ గ్రామనికి చెందిన బొక్క లింగమ్మ(40),మండల కేంద్రంలో కర్దేకోట నాగమ్మ(85) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికిఅంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంద్ర రమేష్, ముస్తాఫా, జంగయ్య, రాజేందర్ రెడ్డి, చెన్నయ్య, బొక్క యాదయ్య, పూజారి శేఖర్, లింగం, వెంకటయ్య, లక్ష్మయ్య, కృష్ణయ్య, సర్పంచ్ బచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హన్మగళ్ళ నర్సింహులు, పార్టీ ప్రధాన కార్యదర్శి నరహరి, వనపర్తి దేవేందర్, వనపర్తి సత్తయ్య, కిషన్ జీ, బాలరాజు, వెంకట్రావు, కృష్ణయ్య, రాజేష్ కుమార్, యాదగిరి, నర్సింగరావు, శ్రీను, పాండు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వసంతాపుర్‌లో సమస్యల వెల్లువ

- వంగ లక్ష్మణ్ గౌడ్

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బిజినపల్లీ మండలం వసంతాపూర్ గ్రామంలో 23 రోజు పల్లె పల్లెలో పవనన్న జెండా కార్యక్రమం విజయవంతమైంది.గ్రామంలో ప్రధాన సమస్యలు అధికార పార్టీ నాయకులు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు అసౌకర్యాలకు గురవుతున్నారని వంగ లక్ష్మణ్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న రెండు పడకల గదుల ను ఇవ్వకపోవడం వల్ల అనేకమంది తాటాకు గుడిసెలు వంటి వాటితో నిర్మించుకున్న పూరి గుడిసెల్లో నివసిస్తున్నారు. డబల్ బెడ్ రూం అన్నారు ఎక్కడ లేదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల వల్లనే నాయకుడు గెలిచి ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని



ఆయన ఈ సందర్భంగా ప్రజలతో అన్నారు.సెంటు భూమి లేకపోవడం వల్ల రైతు బంధు మాకు వర్తించడం లేదని బాధితులు మొరపెట్టుకున్నారు ఆర్థిక స్తోమత లేని మేము చదువుకోకపోవడం వల్ల ఇంట్లో ఉద్యో గాలు ఎవరికి లేవని వారన్నారు. ఇంటికి ఒకరికి పింఛన్ వస్తె మరొకరికి రావట్లేదు. అద్దం లాగా రోడ్లను వేస్తామన్న పాలకుల మాటలు నీటి మూట లుగా మిగిలిపోయాయి. రోడ్లు లేవు... మొరిలు లేక గ్రామాలలో కంపు వాసన వెదజల్లుతుంది.ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇస్తామన్న పాల కులు ఆ స్థాయిలో బడ్జెట్ ఎందుకు కేటాయించడం లేదని ఆయన ప్రశ్నించారు. దళిత బంధు అన్నారు అన్ని వాళ్ళ వెంట తిరిగే వాళ్ళకే తప్ప మాకేమీ ఇతరులకు ఇవ్వడం లేదన్నారు.2014లో రాష్ట్రం ఏర్పడగానే జరిగిన ఎన్నికల ముందు ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల సాగుభూమి ఇస్తామని ఇచ్చిన హామీ గాలికి వదిలిపెట్టారనిఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల నువ్వు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను పరిష్కారం

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు : కాంగ్రెస్





నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్‌ఐసి బ్యాంక్ రంగాలను ప్రైవేటీకరించడం ద్వారా కార్పొరేట్ శక్తులైన ఆదాని అంబానీ లకు లక్షల కోట్ల రూపాయల ప్రయోజనం చేకూరుస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఏఐసీసీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ఎస్‌బీహెచ్ బ్యాంకు ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాకముందు ఆదానీ అంబానీలు వేల కోట్ల రూపాయల అప్పు ఉన్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ లాభాలలో ఉన్న సంస్థలను వారికి అప్పగించడం వల్ల నేడు వాడు లక్షల కోట్ల రూపాయల ఆదాయాన్ని కలిగి ఉన్నారన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి మాట్లాడుతూ కాంగ్రెస్ హిడెన్ బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా జాయింట్ పార్లమెంటరీ కమిటీ జెపీసీ విచారణ కింద నిష్పాక్షిక దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందన్నారు.

కార్యక్రమంలో పీసీసీ మెంబర్లు బాలగౌడ్,నాగర్ కర్నూలు మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజీపేట పాండు,నాగర్ కర్నూల్ మండల పార్టీ అధ్యక్షుడు కోటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తాడూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఇతొల్ లక్ష్మయ్య, తెలకపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, కౌన్సిలర్స్- ఎండీ నిజాముద్దీన్, తీగలు సురేంద్ర, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : స్వాతంత్ర భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రభుత్వ రంగ లను ఆస్తులను బిజెపి పార్టీ కొల్లగొడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయం నుండి ఎల్ఐసీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం ఆర్థిక గా బలమైన దేశం అయినప్పటికీ బీజేపీ ఆర్థిక విధానాలు దేశాన్ని నిలువున ముంచే విధంగా ఉందని వారు అన్నారు. ఎక్కడో గుజరాత్‌లో పుట్టిన ఒక చిన్న వ్యాపారవేత 8 సంవత్సరాలలో ప్రపంచంలో రెండో కుబేరుడు గా ఎలా ఎదుగుతారని వారు ప్రశ్నించారు. ఆదాని లాంటి దొంగ కంపెనీలకు కోట్లాజు రూపాయలు ఎలా ఇస్తున్నారంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ఆదాని కంపెనీలపై నిఘాబెట్టి తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ధర్నా కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ పిసిసి ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు వసంత, సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్, అనిత జహీర్, అక్బర్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన ఉండాలి : కలెక్టర్

వనపర్తి : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన నిర్వహించి పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం ఐడీఓసీ మందిరంలో విద్యాశాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల డీఈవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉదయం 10 నుండి సాయంత్రం ఏడు గంటల వరకు గ్రీవెన్స్ పనిచేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమాలపై సరైన పర్యవేక్షణ ఉండాలన్నారు. మార్చి 31 నాటికి మన ఊరు మనబడి కార్యక్రమం కింద 183 పాఠశాలలలో చేపట్టిన పనులను పూర్తి చేయా లని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఈఓ రవీందర్ అధికారులు, పాల్గొన్నారు.

కూలీలకు డబ్బులు చెల్లించాలని ప్రజావాణిలో ఫిర్యాదు

వనపర్తి : వనపర్తి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పనులు చేయించుకొని తమకు డబ్బులు చెల్లించడం లేదంటూ శ్రీనివాసపురానికి చెందిన 60 మంది కూలీలు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఫారెస్ట్ అధికారులు పనులు చేయించి నెలలు గడుస్తున్న ఉలుకు పలుకు లేకుండా డబ్బులు చెల్లించడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల అంజనేయులు ఆధ్వర్యంలో కలెక్టరుకు విన్నవించారు. 60 మంది కూలీలకు దాదాపుగా 265300 కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉందన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో కూలీలు కుర్మయ్య మహేష్, సుజాత, సరోజ, చెన్నమ్మ, అలివేల, రాములమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.



ఆకస్మికంగా పాఠశాల తనిఖీ

కొత్తకోట : కొత్తకోట పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలో విధులకు గైర్హాజరైన ప్రధానోపాధ్యాయుడు రాములుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు విధులకు రాలేదని జిల్లా విద్యాధికారి రవిందర్‌తో ఫోన్లో మాట్లాడారు. పాఠశాలలో కనీసం సెలవు పెట్టకుండా సమయపాలన పాటించకుండా విధులకు హాజరు కాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే సస్పెండ్ చేయాలని డీఈఓను ఆదేశించారు. ఈ విషయంపై విధులకు గైర్హాజరైన ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ సంఘ బాధ్యులతో కలిసి కలెక్టర్ దగ్గరకు వెళ్లారు. విధులకు హాజరు కానీ ప్రధానోపాధ్యాయుడికి పక్షవాతం వచ్చిందని చికిత్సలో భాగంగా ఫిజియోథెరపీ చేయించు కోవడానికి వెళ్లానని అందుకే విధులకు సమయానికి హాజరు కాలేదని కలెక్టర్‌కు వివరించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయుడిని ఆరోగ్య పరిస్థితిపై ఎవరూ చెప్పలేదని, ఈ విషయంపై జిల్లా అధికారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రాక

కొత్తకోట : మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలకుఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు పాలెంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన, సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ, ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం 12:00 గంటలకురాయిన్ పేటలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమిపూజ,రూ. 20 లక్షలతో పంచాయతీ భవనం, సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన,గోపాలమిత్ర భవనంను ప్రారంభించనున్నట్లు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు



వనపర్తి రూరల్ : సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఎనిమిది దరఖాస్తులు అందాయి. ఫిర్యాదు దారుల తో జిల్లా సీసీఎస్ సీఐ శ్రీనివా సచారి స్వయంగా వారి సమ స్యలను అడిగితెలుసు కున్నారు. సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఆరు భూ సంబంధమైన ఫిర్యాదులు, ఒకటి భార్యాభర్తల ఫిర్యాదు, ఒకటి పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

15 లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి

వనపర్తి రూరల్ : 2023 ఏప్రిల్‌లో జరిగే 10వ తరగతి పరీక్షకు రెగ్యూలర్, ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్ష ఫీజును ఫిబ్రవరి 15లోపు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. తర్వాత అపరాధ రుసుం రూ.1000తో తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

11 నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ పరీక్షలు

టెక్నికల్ సర్టిఫికెట్ పరీక్షలు ఫిబ్రవరి 11 నుంచి 14, 2023 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. అభ్యర్థులు తమతమ హాల్ టికెట్లను www.bsc. telangana.gov.in నందు పొందుపరిచినట్లు వివరించారు. అభ్యర్థులు వెబ్సైట్లో తమతమ దరఖాస్తు సంఖ్య, పుట్టిన తేదీ నమోదు చేసి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

నేషనల్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు..
కొత్తకోట విద్యార్థిని ఎంపిక



కొత్తకోట : 18 వ నేషనల్ అంతర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలకు కొత్తకోట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మాలతి తెలిపారు. సోమవారం ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ విలేకరులతో ఆమె మాట్లాడారు. పాఠశాల నుంచి భారతి 9 వ తరగతి విద్యార్థిని ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నెల 10 నుంచి 12 వరకు పాట్నా ,బీహార్ లో జరిగే అంతర్జాతీయ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలలో డిస్కస్ త్రో ఆటలో పాల్గొంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా తర్ఫీదు ఇచ్చిన పీఈటీ రాజేశ్వరిని అభినందించారు.

పెబ్బేరు ఎస్సైగా జగదీశ్వర్ రెడ్డి



పెబ్బేరు : పెబ్బేరు ఎస్సైగా జగదీశ్వర్‌రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన ఎస్ఐ రామస్వామి స్పెషల్ బ్రాంచ్ వనపర్తికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నారాయ ణపేట జిల్లా వీఆర్‌లో ఉన్న ఎస్సై జగదీశ్వర్‌రెడ్డి పెబ్బేరులో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడంలో అందుబాటులో ఉంటా నని ఎస్ఐ తెలిపారు.

బడ్జెట్‌లో ప్రాధాన్యత కరువు : సీపీఐ

వనపర్తి : బడ్జెట్లో మెరుపులు లేవని, ప్రాధాన్యత లోపించాయని సీపీఐ జిల్లా కార్యదర్శి కే. విజయ రాములు అన్నారు. 2023 -24 రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందించారు. వ్యవసాయం, విద్య, వైద్యం ప్రధానమని, ఆ ప్రాధాన్యత కేటాయింపుల్లో లేదన్నారు. 46శాతం ప్రజలు వ్యవసాయం, అనుబంధ రంగాలపై జీవిస్తున్నారని ప్రభుత్వం చెబుతూనే ఆ శాతం మేర నిధులు కేటాయించలేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు బంధు రైతు బీమాకు ఫామ్ ఆయిల్ సాగుకు మొత్తం 24 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు ప్రాధాన్యత లోపించిందన్నారు. వైద్యానికి 12 వేల కోట్లు ఆరోగ్యశ్రీ మరో వెయ్యి కోట్లు మాత్రమే కేటాయించారని, అవి చాలవన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూనే మొత్తం రూ.19093 కోట్లు కేటాయించారనీ ఇది బడ్జెట్లో కేవలం 8.77 శాతం మాత్రమేనన్నారు. 2014- 15 బడ్జెట్లో 10.89 శాతం కేటాయించారని అప్పటికంటే తక్కువని గుర్తు చేశారు. జనాభాలో సగభాగమైన మహిళలకు బడ్జెట్లో తగు ప్రాధాన్యత లేదని పేర్కొన్నారు. సొంత ఇంటికి మూడు లక్షల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 2000 యూనిట్లు మాత్రమే కేటాయించటం సొంతింటి కల పేదల ఆశలకు అనుగుణంగా యూనిట్ల సంఖ్య లేదన్నారు. డబుల్ బెడ్రూంకు రూ.12 వేల కోట్లు కేటాయించిన గత ఇండ్లనిర్మాణ లక్ష్యమే పూర్తి చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. దళిత బంధుకు ప్రచారమంత ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. మొత్తం మీద బడ్జెట్ పరవాలేదనిపించిందన్నారు.

అరకొరగా నిధుల కేటాయింపు

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి

కొత్తకోట : రాష్ట అసెంబ్లీలో సోమవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో అరకొరగా నిధులు కేటాయించారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ దక్షిణ తెలంగాణ అయినా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను సస్యశ్యామలం చేసే పాలమూరు - రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలో 12 లక్షల ఎకరాల సస్యశ్యామలం చేసే ప్రాజెక్టు జిల్లాలో ఉండే పెండింగ్ ప్రాజెక్టులయిన కోయిల్ సాగర్, నెట్టెంపాడు, జూరాల, ఆర్డీఎస్. కల్వకుర్తి, రాజీవ్ భీమా ఎత్తిపోతలకు సైతం ఈ బడ్జెట్ లో నిధులు ఇవ్వకుండా నిర్మాణం పూర్తి చేయకుండా దక్షిణ తెలంగాణ పై వివక్షత చూపిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వాపోయారు. ఆశిస్తున్నా స్థాయిలో నిధులు విడుదల చేయలేదని మండిపడ్డారు. పాలమూరు ప్రాజెక్టును ఉద్ధరిస్తానని ప్రగల్భాలు పలికి ఇప్పుడు ప్రాజెక్టులలో తుమ్మలు మొలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 80 శాతం పనులను పూర్తి చేసినా..మిగిలిన 20 శాతం పనులను కేసీఆర్ పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరంపై ఉన్న ప్రేమ పాలమూరుపై లేక పోవడంతోనే రైతులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్లు అవుతున్నప్పటికీ ఆయకట్టు రైతులను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వ్యవసాయదారులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ తొమ్మిది సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టినా నేటికీ మహబూబ్ నగర్ జిల్లాకు తీరని నష్టమే జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు సార్లు అధికారంలోకి వచ్చినప్పటికి పాలమూరు ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా మాయ మాటలు చెప్పుతూన్నాయని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ పేదరైతు, మధ్యతరగతి ప్రజలను తీవ్రంగా అసంతృప్తికి, నిరుత్సాహానికి గురి చేసిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించకతప్పదని స్పష్టం చేశారు.

దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

- **కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



నవతెలంగాణ - వనపర్తి

ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీ.ఓ.సీ. ప్రజావాణి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ లకు సంబంధించిన దరఖాస్తులు నాలుగు, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 36, మొత్తం 40 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన వివరించారు. దరఖాస్తుదారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



లోన్ పేరుతో రూ.2.98లక్షల మోసం

- **సీసీఎస్‌సీఐ శ్రీనివాసచారి**



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీసీఎస్-సీఐ శ్రీనివాసచారి మాట్లాడుతూ రుణం ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి ఆయన నుంచి రూ. 2, 98,000ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పొదిలి సుధాకర్ అలియాస్ శివ నా యుడు 37 సంవత్సరాలు , హైదరాబాదులో సినీ ఫీల్డ్ లో అసిస్టెంట్ డైరెక్టర్గా పనిచేస్తుండేవాడు. ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో చిత్తూరు, నెల్లూరు ఇతర ప్రాంతాలలో గుప్త నిధులు తీయించి ఇస్తారని దొంగ బాబాలతో మోసం చేస్తూ ఉండేవాడు గుప్త నిధుల కోసం చిత్తూరు జిల్లాలో తవ్వుచుండగా పోలీసులు గతంలో అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఈ కేసు తర్వాత అవి మానేసి ఏఎంసి క్యాపిటల్ ఇండియా అనే ఫేక్ కంపెనీలో పని చేస్తున్నాన్ని, అజిత్ పురుషోత్తం , వినోద్ కుమార్, రాజశేఖర్ , నాగరాజు కలిసి తక్కువ ధరకు గోల్డ్ ఇస్తామని మోసాలు చేశారని వివరించారు. వనపర్తి జిల్లాకు చెందిన సోహెల్ కు ఐచర్ ట్రాక్టర్ షోరూమ్ ఉంది అతనికి లోన్ ఇప్పిస్తామని బెంగళూరుకు తీసుకెళ్లి ఇదే మా ఆఫీస్ అని అక్కడ వారితో పరిచయం చేసి లోన్ ఇవ్వడానికి ఎటువంటి అభ్యం తరం లేదు రూ. 25 కోట్ల లోన్ ఇస్తాం దానికి గాను మీరు ఒక సంవత్సరం రూ. 25 లక్షలు ముందుగా చెల్లించాలని అతని దగ్గర రూ. 25 లక్షలను తీసుకున్నారని తెలిపారు. తీర కొన్ని రోజులకు రాకపోవడంతో బెంగళూరుకు వెళ్లి ఆఫీస్‌ను చూస్తే అక్కడ ఏ విధమైన ఆఫీస్ లేకపోవడంతో అతను మోసపోయానని గమనించి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. వనపర్తి పట్టణ ఎస్సై యుగంధర్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేయగా అసలు నిజం బయటపడినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో సీసీఎస్ ఎస్ఐ రిషికేష్, ఏఎస్ఐ భాష ? వాడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ,తిరుపతిరెడ్డి, సమరసింహారెడ్డి , మురళి, పోలీస్ సిబ్బంది చాకచక్యంగా కేసు చేధించారని తెలిపారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- **ఉమ్మడి జిల్లా మండల కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు**



నవతెలంగాణ - వనపర్తి

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో తిరిగి పునరుద్ధరించాలని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా మండల కన్వీనర్ దేవన్న నాయుడు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి బోయ ఆత్మగౌరవ భవనానికి శంకుస్థాపన చేయించిన కేసీఆర్‌కు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 6 లక్షల జనాభా వాల్మీకి బోయలు ఉన్నారని అన్నారు. వీరిలో విద్యావంతులు 2 శాతం, ఉద్యోగస్తులు 1 శాతం, మిగతా నూటికి 97 శాతం బోయలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. వాల్మీకులు కార్మికులుగా, కర్షకులుగా బతుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 1956 ముందు వాల్మీకి బోయలు ఎస్టీలుగా ఉన్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఎస్టీ జాబితా నుంచి తొలగించారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తానని హామీ ఇచ్చారనిగుర్తు చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మరోసారి ఎస్టీ రిజర్వేషన్ బిల్లు తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన తర్వాత కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోతే కేసీఆర్ సారథ్యంలో కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయలు, తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయలు కలిసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఎస్టీ రిజర్వేషన్ బిల్లు సాధించుకుంటామని హెచ్చరించారు. కార్యక్ర మంలో వాల్మీకి సంఘం యువ నాయకులు బుసిరెడ్డి స్వామి, అరవింద్ నాయుడు, వెంకటేష్, శివ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

- **మాజీ ఎంపీపీ మన్యపురెడ్డి**



పెద్దమందడి : మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మూడో రోజు కంటివెలుగు కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా వైద్య సిబ్బంది ఉదయం 9 గంటలకే కంటి వెలుగు కార్యక్రమాన్నికి హాజరు కావాలని కోరారు. కూలీలకు అనుకూలంగా కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొనడానికి ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. కంటి చూపు సరిగా ఉంటే ప్రపంచాన్ని చూడొచ్చని అభిప్రాయపడ్డారు. ఇంట్లో లో ఎవరైనా వృద్ధులు ఉన్నాచో కంటి వెలుగు కార్యక్రమంలోనే వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించిన వారికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, రైతు కమిటీ గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగేంద్రం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా కుడికిల్ల గ్రామపంచాయతీ నిధులు స్వాహా..?



కందనూలు : కుడికిల్ల గ్రామ గ్రామ పంచాయతీ నిధులలో అక్రమాలు జరిగాయని ఎంత మొత్తుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ నిధుల స్వాహాలో గ్రామ పాలకులు, అధికారుల పాత్ర కూడా ఉన్నట్టు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ అనుమానానికి కారణం పై అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంపై బిల్లులో రిసిప్ట్ బుక్కులు 20 కొనడం జరిగింది. అందులో ఒక బుక్కు రూ.150 లు అలా మొత్తం 20 బుక్కులకు మూడు వేల బిల్ అవుతుంది గ్రామ పంచాయతీ నిధులు వాళ్ల సొంత నిధులన్నట్టు ఆరువేలు డ్రా చేసినట్లు తెలిపారు. ఇలా డ్రా చేయడం తప్పు కదా ?దీన్ని అవినీతి అనరా ? గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం వచ్చిన నిధులను ఇష్టమొచ్చినట్టుగా డ్రా చేస్తూ అడిగిన వారిని బూతులు తిడుతూ, భయపెడుతూ పాలనను గాలికి వదిలేసి అక్రమంగా డ్రా చేసిన ఈ నిధులతో కొంత మందికి దావతులు ఇస్తూ పండగ చేసు కుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాభివృద్ధి అంటే ఇదేనా? దీనిపై సమాధానం ఏం చెప్తారు? పై అధికారులు స్పందించకుంటే ఉన్నతాధికారులపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేయాలని భావిస్తున్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి : జెడ్పీ వైస్ చైర్మన్



నవ తెలంగాణ - కొత్తకోట

విద్యార్థులు చదువులో రాణించాలని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ అన్నారు. సోమవారం కొత్తకోటలోని పాత జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ప్రభుత్వ హైస్కూల్లో ఎమ్మెల్యే ఆలన్న తయారు చేయించిన పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన మోడల్ పేపర్‌ను అందించి వారు మాట్లాడారు. దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన అన్ని సబ్జెక్టులకు సంబంధించి మోడల్ పేపర్‌ను ఫాలో అయితే.. పదో తరగతిలో 10/10కు మార్కులు సునాయాసంగా సాధించవచ్చని అన్నారు. అమడబాకుల మోడల్ స్కూల్, గురుకుల మైనార్టీ పాఠశాలలోని విద్యార్థులకు మోడల్ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలవిద్యాధికారి కృష్ణయ్య, ఉమ్మడి జిల్లాల తెరాస అధికార ప్రతినిధిగాడిల ప్రశాంత్, మదనాపురం మార్కెట్ వైస్ చైర్మన్ న్యాయవాది యాదగిరి, 4వ వార్డు కౌన్సిలర్ నారాయణమ్మ సబి రెడ్డి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రామ్మోహన్ రెడ్డి,పద్మ అయ్యన్న, ఖాజా మైనోద్దీన్,హెూటల్ రా ములు యాదవ్,కో ఆప్షన్ సభ్యురాలు సుజాత అద్వాని శీను, వసీం ఖాన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వినోద్ సాగర్ తో పాటు హైస్కూల్ ఉపాధ్యాయ బృందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు - పెబ్బేరు బస్సు ప్రారంభం



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణం నుంచి ఆరేపల్లి, రేచింతల మీదుగా పెబ్బేరు బస్సు సోమవారం ప్రారంభమైనది. ఈ సందర్భంగా రేచింతలలో గ్రామస్తులు బస్సుకు ఘన స్వాగతం పలికి బస్సుకు పూజ చేశారు. అనంతరం రేచింతల సర్పంచ్, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు నుంచి రేచింతల మీదుగా పెబ్బేరుకు ఆర్టీసీ బస్సు కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ట్రాక్టర్లు గాని బైకు గాని రేచింతల దగ్గర గల ఊక చెట్టు వాగుపై గల బ్రిడ్జిపై ఎవరూ కూడా బస్సులకు అడ్డు పెట్టవద్దని అన్నారు.రాబోయే రోజుల్లో రేచింతల నుంచి కర్నూలు వరకు కూడా బస్సులు నడిపేందుకు కృషి చేయాలన్నారు. గ్రామ స్తులు, ఇతరులు సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజ రాఘవేందర్, ఎంపీటీసీ అలివేలు బిసన్న, ఉపసర్పంచ్ కుమ్మరి నరసింహ, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి వెంకటన్న, జనరల్ సెక్రెటరీ నరసింహ యాదవ్, మాజీ సర్పంచ్ తనయుడు లక్ష్మణరావు ,పీఏసీఎస్ రేచింతల డైరెక్టర్లు గొల్ల తిరుపతన్న, కురుమన్న,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- **చైర్‌పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్**

కొత్తకోట : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్ అన్నారు. సోమవారం కొత్తకోటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా కోటి రూపాయలతో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమ య్యాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారు ప్రైవైట్ పాఠశాలలో చేరి డబ్బులు వృథా చేసుకోవద్దనిఅన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో పాఠశాలలో అన్నీ వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు మండలవిద్యాధికారి రిసోర్స్ సెంటర్లో కంటి వెలుగు కార్యక్ర మాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, ఉమ్మడి జిల్లాల తెరాస అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మదనాపురం మార్కెట్ వైస్ చైర్మన్ న్యాయ వాది యాదగిరి, 4వ వార్డు కౌన్సిలర్ నారాయణమ్మ సబి రెడ్డి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రామ్మోహన్ రెడ్డి, పద్మ అయ్యన్న, ఖాజా మైనోద్దీన్,కో ఆప్షన్ సభ్యురాలు సుజాత అద్వాని శీను, వసీం ఖాన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు వినోద్ సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
మంగళవారం 7 ఫిబ్రవరి 2023

అర్హులకు పోడుభూముల పట్టాలు వచ్చేవిధంగా చూడాలి

• కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవతెలంగాణ -కందనూలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ పోడు భూముల పట్టాలు వచ్చేవిధంగా చూడాలని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పోడుభూముల పట్టాలపై జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. జీలలో ఇప్పటి వరకు ఎఫ్‌ఆర్‌సీ కమిటీ నుంచి ఎస్‌డీఎల్ కమిటీకి సిఫారసు చేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా సందేహాలు వస్తే సంబంధిత పంచాయతీ సెక్రెటరీలను పిలిపించుకుని ఇంకా అదనంగా ఏమైనా ఆధారాలు కావాలంటే వెంటనే తెప్పించుకుని న్యాయం జరిగేవిధంగా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని ఎప్పుడు ఆదేశాలు వచ్చిన ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ మనుచౌదరి, డీఎఫ్‌వో రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖఅధికారి అనిల్‌ప్రకాష్, ఆర్డీవోలు నాగలక్ష్మి, పాండునాయక్, హనుమనాయక్, రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

కనుల పండువగా రథోత్సవం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవునితిరుమలపురంలో సోమవారం బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి రథోత్సవం గోవింద నామస్మరణలతో మార్మోగింది. కొందరు భక్తులు గోవిందో గోవింద అంటూ పూనకాలు కోనారు. ఈ రథోత్సవానికి ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు, బ్రాహ్మణులు వేదమంత్రాలతో స్వాగతంపలికి స్వామివారి సన్నిధికి తీసుకెళ్లి వేద మంత్రాలు పూజలుచేసి బ్రాహ్మణులు ఆశీర్వదించారు. అనంతరం ఆయన రాథోత్సవాల్లో పాల్గొని రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. ఆయనతోపాటు సర్పంచ్ సత్యం, వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, చిన్న బాలరాజు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాలస్వామి పాల్గొన్నారు.

కొత్త చిన్న కృష్ణారెడ్డికి నివాళి



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నక్కలపల్లికి చెందిన తెలంగాణ సాయుధపోరాట సమరయోధుడు కామ్రేడ్ కొత్త చిన్న కృష్ణారెడ్డి సోమవారం తెల్లవారుజామున 5గంటలకు తుదిశ్వాస విడిచారు. విషయం తెలిసిన సీపీఐ నాయకులు ఆయన భౌతిక కాయానికి ఎర్రజెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగారాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాలనరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ.. కొత్త చిన్న కృష్ణారెడ్డి నైజాంనవాబుకు వ్యతిరేకంగా నైజాం నవాబుపాలను అంతమొందించేందుకు ప్రజలను మమేకంచేసి వీరోచిత పోరాటం చేసిన ధైర్య సాహసాలను ప్రదర్శించి దున్నేవాడిదే భూమి అని అనే నిదానాన్ని పాటించిన మహోన్నత వ్యక్తి కొత్త చిన్నకృష్ణారెడ్డి అని అతని మృతిపార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, ఎస్ ఎండీ ఫయాజ్, ఏసు, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొలెద్దుల శీను, సీపీఐ సభ్యులు మసీదు, మశన్న, లక్ష్మణ స్వామి, యూసుఫ్, శివకృష్ణ పాల్గొన్నారు.

సామూహిక వివాహ మహొత్సవానికి రావాలని పత్రికల పంపిణీ



నవతెలంగాణ - తిమ్మాజీపేట

ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక వివాహల మహొత్సవానికి రావాలని మండలంలోని తుమ్మలకుంట తాండలో జిల్లా మా ర్కెట్ డైరెక్టర్ హుసేని బుద్ధసముద్రం, అమ్మపల్లి గ్రామాల్లో క్లస్టర్ ఇన్‌చార్జి పి స్వామి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఇంటింటికీ పత్రికలను పంపిణీ చేశారు. ఈ నెల ఫిబ్రవరి 12న జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి జమున దంపతులు వైభవంగా పేదప్రజల పెళ్లిళ్ల నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు హున్నిరానేమ్మ, ఎంపీటీసీ బాలయ్య, ఉపసర్పంచ్, శ్రీశైలం, శివలింగం, బాలరాజు, శివుడు, పార్వతమ్మ మోహన్, సుధాకర్, వెంకటేష్ ఉన్నారు.

2023 -24 బడ్జెట్ .. అంకెల గారడీ

• రూ. 6 వేల కోట్లతో రుణమాఫీ ఎలా పూర్తవుతుంది..!?

• డీసీసీ అధ్యక్షులు డా వంశీకృష్ణ



నవతెలంగాణ -అచ్చంపేట

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023 -24 బడ్జెట్ .. అంకెల గారడీ అని రూ. 6వేల కోట్లతో రుణమాఫీ ఎలా పూర్తవుతుందని డీసీసీ జిల్లా అధ్యక్షులు డా.వంశీకృష్ణ అన్నారు. సోమవారం అయన మాట్లాడారు.. అమరులకు టుంబాలు గిరిజన బంధు, నిరుద్యోగ భృతికి కేటా యించలేదన్నారు. చివరి బడ్జెట్‌లో అన్నివర్గాలను కేసీఆర్ మోసం చేశారని బడ్జెట్ పూర్తిగా గతేడాది తరహాలోనే ఉందన్నారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీని ప్రభుత్వం విస్మరించిందని, ప్రభుత్వం తీరు తో.. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. కొత్తరు ణాలు పొందలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీకి కేవలం రూ. 6,385 కోట్లు మాత్రమే కేటాయించారని చెప్పారు. కనీసం రూ. 20 వేల కోట్లు కేటా యిస్తేనే రూ. లక్ష రుణమాఫీ పూర్తవుతుందన్నారు. ప్రభుత్వం సకాలంలో రుణాలు మాఫీ చేయకపోవడంతో రాష్ట్రంలో దాదా పు రూ. 16 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాలు ఎన్పీఏలుగా మారిపో యాయని... తిరిగి వారు బ్యాంకుల్లో రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడిం దని ఆవేదన వ్యక్తం చేశారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం



ఊరుకొండ : మండల పరిధిలోని రెవల్లిలో సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు నూతనంగా సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. రెవల్లిలో ఉమ్మడి జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహాయ సహకారంతో గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మర్రికంటి నర్సింహ, వార్డు సభ్యులు బి.బాలరాజు, బత్తుల శ్రీకాంత్, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెద్ద వెంకటయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పరిద్, గ్రామ పెద్దలు ఎండీ ఖాజా, ఎండీ. నిరద్దిన్, ఎడ్ల శ్రీనివాసులు, సురేష్, కుమ్మరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని 11వ వార్డులో సోమవారం ఉపాధిహామీ పథకం నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి స్థానిక సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ భూమి పూజ పనులను ప్రారంభించారు. ఉపాదిహామీ పథకం నిధుల నుంచి ఎస్సీ కాలనీలో రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులను చేపట్టారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్‌రజాక్, ఎంపీటీసీ లీలావతి, ఏతఈ రెడ్డప్ప, మార్కెట్ డైరెక్టర్లు కవిత, ఉపసర్పంచ్ ఇబ్రహీం, వార్డు సభ్యులు సలావుద్దీన్, రమాకాంత్, సైఫుద్దీన్, లింగం, స్వామి, అరవింద్‌గౌడ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చేవరకు పోరుఆగదు

• సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి పర్వతాలు



అచ్చంపేట రూరల్‌లో..



కల్వకుర్తిలో..

నవతెలంగాణ -కల్వకుర్తి

ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతవారం రోజుల్లో సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సొంత ఇల్లులేని వారి వివరాలు సేకరించి వాటికి సంబంధించిన పూర్తి జాబితా సంబంధిత శాఖఅధికారులకు అందజేసినట్లు చెప్పారు. గత కొంతకాలంగా నిరుపేదలకు డబుల్‌బెడ్రూం ఇండ్ల స్థలాలతోపాటు సొంత జాగా ఉన్నవారికి రూ. 5 లక్షలు ఇవ్వాలని కోరుతూ వివిధ పోరాటాలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్వకుర్తిలో డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయి ఐదు సంవత్సరాలు దాటిన ఇప్పటికీ లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఆంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు ఏపీ మల్లయ్య, చింత ఆంజనేయులు, శ్రీనివాసులు, బాలస్వామి, జగన్, బాల్ రెడ్డి, కురుమయ్య భాగ్యలక్ష్మి కడారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: అచ్చంపేట పట్టణంలో నిర్మాణం చేసిన డబుల్ బెడ్రూం ఇళ్లను ఇళ్లస్థలాల పట్టాలు ఇచ్చిన నిరుపేదలకు వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అచ్చంపేట పట్టణంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వీధులగుండా ప్రదర్శన చేసి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలోని ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పిన మాట నీటి మూటలుగానే మిగిలాయన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇళ్లస్థలాలు ఉండి ఇల్లు నిర్మాణం చేసుకోలేనటువంటి పేదలకు ఇండ్లు నిర్మాణం చేసుకొనుటకు రూ. 3 లక్షల సహాయం చేస్తామన్న ప్రభుత్వం వాటితో ఇల్లు నిర్మాణం చేసుకోలేరని వారికి రూ. 5 లక్షలు సహాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దేశ్యానాయక్, సీపీఎం మండల కార్యదర్శి మల్లేష్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, డీవైఎఫ్ఐ నాయకులు సైదులు, మహిళా సంఘం నాయకురాలు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇస్తానన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఖాళీ స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షలు వెంటనే ఇవ్వాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని గాంధీపార్క్‌లో సభ నిర్వహించి అనంతరం ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మోతిలాల్‌కె వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ఎనిమిది సంవత్సరాల కాలంలో పేదలకు ఖాళీ స్థలానికి ఇస్తానన్న డబ్బులు రూ. 5లక్షలు ఇంతవరకు ఇవ్వలేదని అయన మండిపడ్డారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పటివరకు పూర్తి కాలేదన్నారు. పట్టణంలో దాదాపుగా ఆరు వేల మంది పేదలు కిరాయి ఇండ్లలో నివసిస్తున్నారని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో వాస్తవాలు బయటపడ్డాయని అన్నారు. అదేవిధంగా కేవలం 192 ఇండ్లు మాత్రమే నిర్మించి పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఖాళీ స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షలు ఇస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అంతటి కాశన్న, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తారాసింగ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కో-శాధికారి కొంపల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ ఏ యాదయ్య, రజక వృత్తిదారులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త నవీన్, సత్యనారాయణ, కురుమయ్య, సురేశ్, సత్యం, కురుమయ్య బాలస్వామి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..

దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

• పలు సంఘాల నాయకుల డిమాండ్



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

నూతనంగా తెలంగాణ బడ్జెట్లో 2022 23 లో కేటాయించిన రూపాయలు 17 700 కోట్ల దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేయాలని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాములు మాదిగతోపాటు పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ముందు తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి కల్మోరి రాములు ఆధ్వర్యంలో ఈనెల 21న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమం కరపత్రాలను తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం ఎమ్మార్పీఎస్ తెలంగాణ దండోరా నాయకులు కరపత్రా లను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షు డు మీసాల రాముడు మాదిగ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పెద్ద ఎత్తున అద్భుతంగా పనిచేసే సి సీమకోర్చి ఆటపాటలతో జనాలలో చైతన్యం నింపిన దళిత సామాజిక వర్గాల వారిని విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాల్లో సముచిత స్థానం కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని, కొత్త బడ్జెట్‌లో దళిత బందుకు కేటాయించిన నిధులను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా నాగర్ కర్నూలు అధ్యక్షుడు బొల్లె విష్ణు మాదిగ, నాగర్ కర్నూల్ పార్లమెంటు ఇన్చార్జి మంతటి గోపి మాదిగ, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కర్తల విజయకుమార్ మాదిగ, పెద్దకొత్తపల్లి మండల తెలంగాణ దండోరా అధ్యక్షుడు సల్వాది నాగరాజు ఎల్ల స్వామి, శంకర్, నరసింహ, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

• ఎంఈవో చంద్రుడు

నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి చంద్రుడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మనఊరు మనబడి కార్యక్రమం కింద జరుగుతున్న వివిధ రకాల పనుల యొక్క పనుల యొక్క పురోగతిని పరిశీలించారు. పనులను త్వరితగతిన ఈనెల 20 తేదీ వరకు పూర్తి చేయవలసిందిగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆనంద్ కు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల యొక్క తొలిమెట్టు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆనంద్, కాంప్లెక్స్ సీఆర్పీ శ్యాంసుందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ చంద్రుడు నాయక్

ఎమ్మెల్సీ అవకాశాన్ని కాపాడుకుందాం..

• ప్రశ్నించే గొంతును గెలిపించుకుందాం

• ఎస్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పర్వత్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్ కర్నూలు జిల్లాలోని కల్వకుర్తి , ఊర్కొండ మండలాలలోని తర్నికల్, తోటపల్లి, మాదారం, ఊర్కొండ, ఊర్కొండపేట, తాండ్ర, జూపల్లి ఉన్నత పాఠశాలల్లో ప్రచారం చేస్తూ ఎస్టీయుటీఎస్ బలపరిచిన ఉమ్మడి ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థిశ్రీ బి భుజంగరావుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి మేధావుల గొప్ప తనాన్ని చాటాలని ఎస్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పర్వత్ రెడ్డి అన్నారు. ఈసారికి శాసన మండలిలో మార్పు చేసి ఉపాధ్యాయ అధ్యాపక సత్త చాటాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలంటే ధన ప్రవాహం, ప్రలోభాల ప్రవాహం, మందు, విందులు కాదని, నీతి నిజాయితీతో కూడిన నికార్సైన వ్యక్తిత్వాలను చాటే విధంగా ఉండాలని కోరారు. సామాన్య ఓటర్లను మేల్కొల్పే మేధస్సు కలిగిన మేధావి ఓటర్లు తమ ఓటును వజ్రాయుధంగా మలుచుకోవాలని ఎన్నికల బరిలో ఆ ఓటు అనే వజ్రాయుధాన్ని తమ అమ్ములపొదిలో భద్రపరుచుకోవాలని అలాంటి బాణాన్ని ఎక్కుపెట్టి వదిలితే ప్రశ్నించే గొంతుగా పుట్టుకు రావాలని, శాసనమండలిలో ఆ గొంతు ప్రతిధ్వనించే విధంగా గెలిపించి తీరాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిళ్ల సుదర్శన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొత్త శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షుడు పోకలు సతీష్, ఎస్టీయూ మండలం జిల్లా ప్రతినిధులు రాజేంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు చెన్నకేశవులు, జంగయ్య, జమీల్ అహ్మద్, పత్యానాయక్, హరిలాల్, ప్రధానోపాధ్యాయులు శ్రవణ్, పీఈటీ యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

• అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్



నవ తెలంగాణ -కందనూలు

ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై అధికారులు దృష్టిసారించి అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చేయాలని అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 26 దరఖాస్తులు రాగా వాటిలో ధరణి భూ సమస్యలు వృద్ధప్యపింఛన్లు స్వయం ఉపాధి వంటి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ మోతిలాల్, సీపీవో భూపాల్ రెడ్డితో కలిసి స్వీకరించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి సిఫారసు చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌మోతిలాల్ అధికారులను ఆదేశించారు. పరిష్కారం కానీ దరఖాస్తులపై ఆరాతీసి శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారును సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపులను సందర్శించిన రావేప్ విద్యార్థులు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని ఆవంచలో సోమవారం కెవికె పాలెం రావేప్ విద్యార్థులు గ్రామంలో ఉన్న విత్తనాలు ఎరువులు షాపులను సందర్శించారు. షాపులో ఏప విత్తనాలు ఏ మందులు ఉన్నాయని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాటిలో కలుపు నివారణకు కౌన్సిల్ పురుగులకు సైడాన్, మీరంటో మిర్చిలో కలుపు నివారణకు సుప్రియ ఆకు మడతకు జంపు ట్రెసర్ మొక్కజొన్నలో కలుపు నివారణకు అట్రాజిన్ కత్తెర పురుగు నివారణకు నిమస్త్ర వినియోగించాలని రైతులకు తెలిపారు.రావేప్ విద్యార్థులు మేరాజ్, హారిక, భవ్య, పవిత్ర, శ్రీసంధ్య, శిరీష ఉన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా డీఎన్ఆర్..

• సర్పంచ్ రజిత కృష్ణయ్య



నవతెలంగాణ - ఊరుకొండ

మృతుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉంటు, బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయుతనిస్తున్న మాధారం సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబాలకు అండగా డీఎన్ఆర్ అని గుడిగానిపల్లి సర్పంచ్ రజిత కృష్ణయ్య అన్నారు. ఆదివారం రాత్రి మండలం లోని గుడిగానిపల్లికి చెందిన కోడేటి కృష్ణారెడ్డి(50) అకస్మాత్తుగా మృతి చెం దారు. కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత, పేదల పెన్నిధి, ద్యాప నిఖిల్ రెడ్డి గారికిలి తెలియజేశారు. తక్షణమే స్పందించిన నిఖిల్ రెడ్డి నిఖిలన్న యువసేన పేరిట రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగయ్య, సత్యనారాయణ, రుక్మారెడ్డి, ఇద్దయ్య, మాధవ్‌రెడ్డి, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

అసెంబ్లీలో గిరిజనబంధు బడ్జెట్ ప్రవేశ పెట్టాలి



నవ తెలంగాణ -కొల్లాపూర్

జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో గిరిజన బంధు బడ్జెట్ ప్రవేశ పెట్టాలని, త్వరలోనే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అశోక్.పి గోవిందునాయక్ అన్నారు. సోమవారం గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి గిరిజనులకు పోడుభూములకు పట్టాలపై కాలయాపన చేస్తుందని, నేటివరకు కార్యచరణ లేదని వారు విమర్శించారు. ఈ నెల ఫిబ్రవరి 19 న మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ ముఖ్యఅతిథిగా వస్తున్నార న్నారు. ఈ మహాసభలో గ్రామాల్లో ఉన్న సమస్యలను సమీక్షించుకొని భవి ష్యత్ కార్యాచరణలను రూపొందించు కోవడం జరుగుతుందని, అదేవి ధం గా అచ్చంపేట పట్టణంలో జరిగే గిరిజన సంఘం రెండో జిల్లా మహా సభల ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సం ఘం నాయకులు చంద్రనాయక్, దేవుడునాయక్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, శ్రీరాం నాయక్, భీముడునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వంగూరు : కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి కొత్తూరు చంద్రమౌళి కురుమ ఆధ్వర్యంలో కురుమ సంఘం నూతన క్యాలెండర్ సోమవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కురుమ సంఘం ఐక్యతగా ఉంటూ బాధ్యతయుతంగా సమస్యలను ఎదుర్కోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పండితరావు, ఎంపీ టీసీ రమేష్‌గౌడ్, ఉపసర్పంచ్ నర్మద, జనార్ధన్, పాండు, రంగారెడ్డి, శివ, శివాజీ, గణేష్, తంగేళ్ల అంజి, శివస్వామి పాల్గొన్నారు.



ఆలయాభివృద్ధికి విరాళం



నవతెలంగాణ -నర్వ
మరికల్ మండలం బుడ్డెగాని తాండ ఆంజనేయ స్వామి ఆలయాభివృద్ధికి మండలాకి చెందిన ఎం రవీందర్‌రెడ్డి, బీజేపీ మండ అధ్యక్షుడు రూ. 11,111/-వేలు ఆలయానికి విరాళంగా వెంకట్‌నాయక్ గురుస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, బుడ్డేగాని తండా గ్రామ ప్రజలు దాత రవీందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి అయ్యన్న, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, సర్పంచ్ సంధ్యఆంజనేయులు, ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండీ ఫజల్, నరేష్‌రెడ్డి, శివస్వాములు చందు, సురేష్, రవి, శంకర్, శ్రీను, లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

నవతెలంగాణ- ఇటిక్యాల
మండల పరిధిలోని కొండేరులో బీఆర్ఎస్ నాయకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు కథనం మేరకు వివరాలు ప్రకారం.. గ్రామానికి చెందిన పోతురాజు బలరాముడు వయస్సు 48 గతకొంతకాలం నుంచి కిడ్నీ సమస్యతో భాదపడుతున్న అయన రాత్రి భోజనం చేసిన తర్వాత ప్రమాదవశాత్తు గుండెపోటు రావడంతో హుటాహుటిన ప్రైవేటు వాహనం ద్వారా కర్నూలు తరలిస్తుండగా మార్గమధ్య కోదండపురం స్టేజి దగ్గర మృతి చందగా మృతదేహాన్ని గ్రామానికి తరలించారు. అయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ తెలంగాణ రాష్ట్ర ఢిల్లీలో ప్రత్యేక అధికార ప్రతినిధి డాక్టర్ మంద జగన్నాథం, అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మంద శ్రీనాథ్, వడ్డేపల్లి శ్రీనివాసులు, మంద వెంకట కుమార్, మాజీ ఎంపీటీసీ నారాయణ నాయు డు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గ్రామానికి చేరుకొని బల రాముడు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నవతెలంగాణ- ధరూర్
వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై ఎస్ఐ విజయ్ భాస్కర్ అవగాహన నిర్వహించారు. సోమవారం పట్టణంలోని గాంధీ చౌక్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్, వాహన ధృవ పత్రాలు లేని వాహన చోదకులకు ఫైన్ విధించారు. ఆటోలు, వాహనాల్లో కూలీలను తరలిస్తుండగా డ్రైవర్లు, కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టూ, త్రీ, ఫోర్ వీలర్ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణి కులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని డ్రైవర్లను హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న చలాన్లు చెల్లించాలని కోరారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ సిబ్బంది రామకృష్ణ, శివకుమార్, సుధాకర్, బలరాం, కళిముద్దీన్, కృష్ణవర్ధన్ పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామి ఆలయంలో పూజలు

నవతెలంగాణ-మల్దకల్
జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో పూజలు నిర్వహింపచేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నల్లారెడ్డి, బలిగెర నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బండారు ఉత్సవం

నవ తెలంగాణ -మరికల్
మరికల్ మండల కేంద్రంలో సోమవారం మాదాసి కురువ దండోల్ల బీరప్ప కులస్తుల ఆధ్వర్యంలో బండారు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం హోమ కార్యక్రమం నిర్వహించి, బీరప్ప దేవుడికి మొక్కులు చెల్లించుకుని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండోల్ల దేవర నిర్వాహకులు దండు పెద్ద నర్సప్ప, దండు వెంకటేష్, పుర్ల పెద్ద రాములు, పొర్ల చిన్న బాలప్ప ,మల్లికార్జున యువజన సంఘం సభ్యులు, మహిళలు, మాదాసి కురువ, కుల పెద్దలు గౌడ్ పెద్ద లక్ష్మయ్య లంబడి రాములు, బొంబాయి అనుమంతు, లంబడి తిరుపతయ్య , జే మల్లయ్య, లంబడి శీను, మెకానిక్ మల్లేష్, కస్బే చిన్న మల్లేష్, మహేశ్, మాదాసి కురువ రాచాల భీమరాజు పాల్గొన్నారు.

మక్తల్ : పట్టణంలోని సోమవారం సంతబజార్ వద్ద ఉన్న బీరప్ప ఆలయం వద్ద బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున కురుమకులస్తులు బండారు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరప్పతోపాటు..అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు చిగుమళ్ల బాలరాజు, మారెప్ప, శంకర్, పూజారి నర్సప్ప, బొల్లారి ఆశప్ప, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జి నర్సింహులు, బి.లింగం, మండల అధ్యక్షుడు పూజారి హన్మంతు, భూత్పూర్ సర్పంచ్ హన్మంతు, రంగప్ప, శివకుమార్, టౌన్ ప్రెసిడెంట్ అంబ్రేష్, బోరింగ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుపై రైతులకు శిక్షణ

నవతెలంగాణ - బిజినేపల్లి
మండలంలోని పాలెం వ్యవసాయ కళాశాలలో ఉద్యాన పంటలలో నర్సరీ సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలెం అసోసియేట్ డీన్ డాక్టర్ పుష్పావతి అధ్యక్షతన హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి, ఆగ్రానమి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే చరణ్ తేజ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. పండ్ల మొక్కలలో అంటూ కట్టడం తదితర అంశాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. నర్సరీకి కావాల్సిన వివిధ పరికరాలను రైతులకు ట్రైనింగ్ కిట్టు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో 40 మంది రైతులు, కేవీకే శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేద్దాం

నవతలంగాణ - ధరూర్
జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా విత్తనపత్తిని సాగు చేస్తున్నటువంటి రైతులు అనేక రకాలుగా అన్యాయానికి గురవుతున్నారని కంపెనీలు, మధ్యవర్తులకి మధ్య ఉన్న ఆర్గనైజర్ల వల్ల రైతులు నలిగిపోతున్నారని అందుకే వీరి సమస్యలను ప్రభుత్వానికి విన్నవించేందుకు బుధవారం ఉదయం 10:30 గంటలకు పాత బస్టాండ్ చౌరస్తాలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని దీనికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని బుచ్చిబాబు విజ్ఞప్తి చేశారు. పలు డిమాండ్లతో ఈ ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లవన్న, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు,మల్దకల్ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, మీసాల కిష్టన్న, శివన్న తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ఘనం ఖర్చు శూన్యం

- జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

నవ తెలంగాణ-అలంపూర్
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దళితుల సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ ఘనంగా ఉందని ఖర్చు చేయడంలో మాత్రం శూన్యమని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల జనాభాకు అనుగుణంగా బడ్జెట్ లో నిధులు కేటాయించినప్పటికీ కాగితాలకే పరిమితమవుతుందని, దళిత వాడల అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని, దళితుల కోసం కేటాయించిన నిధులు ఖర్చు చేయకుండా, ఇతర రంగాలకు దారి మళ్ళించడం జరుగుతుందని విమర్శించారు. గత బడ్జెట్ లో దళిత బందు కోసం 17వేల 700కోట్లు కేటాయించిన ఒక్క పైసా ఖర్చు చేయలేదని, ఈ బడ్జెట్‌లో 17 వేల700 కోట్లు దళిత బందు కోసం కేటాయించారని, నియోజక వర్గానికి 11వందల దళిత బందు యూనిట్లకు నిధులు ఇచ్చారని, వాటిని 5వేల యూనిట్లకు పెంచాలని, దళిత బందుకు 20 వేల కోట్లు కేటాయించాలని, రైతుల లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేయడానికి, నిరుద్యోగ భృతికి బడ్జెట్ లో తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

నాలుగో తరగతి ఉద్యోగస్తులుగా గుర్తించాలి



నవతెలంగాణ -మరికల్
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని ఏ ఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి. వెంకటేష్ డిమాండ్ చేశారు. మండల కేం ద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన కార్మికులుగా పనిచేస్తున్న దా దాపు 70వేలమంది కార్మికులుగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్మి కులను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి నాలుగో తరగతి ఉద్యోగస్తులుగా గుర్తిం చాలన్నారు. తాత్కాలికంగా రూ. 2,000లు, 3000 అంటూ తమ తమ మ ధ్యాహ్న భోజనం అకౌంట్లో వేస్తామంటూ చెబుతున్న మాటలను పక్కనపెట్టి మధ్యాహ్నభోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించే వరకు పోరా టాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. కురుమూర్తి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు హాత్ సే హాత్ జోడో కార్యక్రమం



ఊట్కూర్‌లో..



కృష్ణలో..

నవ తెలంగాణ -ఊట్కూర్
రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలో వస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యగ్నేశ్వర్ రెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వహించిన హాత్‌సే హాత్ జోడో యాత్రను జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండల పరిధిలోని అవుసలోనిపల్లిలో హాత్ సేహాత్ జోడో యాత్రను ఆయన ప్రారంభించి, ప్రతి ఇంటికీ వెళ్లి కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రతి ఇంటికీ అవగాహన కల్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలో లేనందుకు మనమేం కోల్పోయామనేది, రాబోయే కాలంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు అందించే పథకాల ను గురించి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యగ్నేశ్వర్‌రెడ్డి, లింగం, జలాల్, వెంకటయ్య, బాలప్ప, మెకానిక్ తిమ్మయ్య, తిప్పన్న, నర్సింహులు, సొంతప్ప, అంజప్ప, బాలప్ప, తుమ్మేటి వెంకటయ్య, జె. రాములు, ముఖ్యప్ప, శాంతమ్మ, కథలప్ప, ప్రేమిలమ్మ, జములప్ప, మంగమ్మ, మనెమ్మ, మాషమ్మ, వెంకటమ్మ, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: స్వాతంత్ర పోరాటమైన, స్వాతంత్రానంతరం దేశాన్ని ఏకం చేయాలన్న, స్వతంత్ర దేశాన్ని సామాజికంగా, ఆర్థికంగా, వైజ్ఞానికంగా ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలన్నా గత 137 ఏళ్లుగా భారతదేశ ప్రగతికి కాంగ్రెస్ కుటుంబం అంకితమైందని నేడు భారతదేశంలో మళ్లీ క్లిష్ట పరిస్థితులలో ఉన్నందున ప్రతి ఇంటికీ ఐక్యత సౌభ్రాతృత్వ సందేశాన్ని తీసుకువెళ్లడానికి హాత్ సే హాత్ జోడో కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గాంధీ చౌక్‌లో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ 3500 కిలోమీటర్ల భారత్ జూడోయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు జరిగిన పాదయాత్రలో కోట్లాదిమంది భారతీయులతో మమేకమై ప్రజల జీవన స్థితిగతులను తెలుసుకున్నారని అన్నారు. నేడు భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కోరుకుపోయిందని, నిరుద్యోగం పెరిగిందని, ద్రవ్యోల్బనం విపరీతంగా పెరిగిందన్నారు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని దేశ సంపద అంతా కొంతమంది పారిశ్రామికవేత్తల చేతుల్లోకి వెళ్లిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పరిస్థితులను ప్రజలకు తెలియజేపేందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన యాత్రలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సోమవారం నుండి హాత్సేహాత్ జోడో యాత్రను చేపట్టి 30రోజులపాటు జిల్లాలోని అన్ని గ్రామాలు పర్యటించి ప్రజలకు కాంగ్రెస్ భరోసా కల్పిస్తుందన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లారెడ్డి, డీసీసీ డెలిగేట్స్ బలిగేర నారాయణరెడ్డి, గంజిపేట శంకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దినేష్, ఎన్ ఎస్ యుఐ అధ్యక్షుడు వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు ఇసాక్, మల్దకల్ అధ్యక్షుడు వెంకటేష్, ధరూరు అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, గట్టు అధ్యక్షుడు ఎండీ గౌస్, కోటేష్ గౌడ్, వీరేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -కృష్ణ
రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలో కున్సిలో కాంగ్రెస్ కే సాత్ హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించి, ప్రతి ఇంటికి ర్యాలీగా వెళ్లి కాంగ్రెస్ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఉద్దేశాలను ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ.. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ వస్తే ఏం చేస్తుందనే అంశాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజప్పగౌడ, యూత్‌ప్రెసిడెంట్ పల్లె సురేష్, గ్రామ అధ్యక్షుడు మాస్టర్ సిద్ధప్ప, శంకరమ్మ, ఆంజనేయులుగౌడ్, శివరాజప్ప సౌకారి, కే నారాయణ, బి శరణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -కొల్లాపూర్
కొల్లాపూర్ మండలంలోని సోమశిలలో పల్లె , గ్రామాలకు కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు సోమశిల లో గడపగడప తిరుగుతూ ప్రజల కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో సామాన్య ప్రజలే కాదు ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన , సామాజిక వర్గాల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాము యాదవ్, వనపర్తి జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి , కొల్లాపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ యాదవ్ ,కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గంలోని గ్రామ అధ్యక్షులు, కొల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విచారణ ఎదుర్కొంటూ జైల్లో మగ్గుతున్న ఖైదీలు

- హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్



నవతెలంగాణ- కందనూలు
విచారణ ఎదుర్కొంటూ జైల్లో మగ్గుతున్న ఖైదీలు, క్రిమినల్ లాయర్‌ను పెట్టుకోలేని స్థితిలో ఉన్న ఖైదీలు న్యాయం పొందేందుకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. సోమవారం రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ నవీన్ రావుతో కలిసి హైకోర్టు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో ఎంపిక చేసిన 16 జిల్లాల్లో ఒకేసారి ప్రారంభోత్సవం చేశారు. ఈ పైలెట్ ప్రాజెక్టు కింద నాగర్ కర్నూల్ జిల్లా లో సైతం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు లీగల్ సర్వీసెస్ ద్వారా ఉచిత న్యాయం చేసేందుకు జాతీయ న్యాయ సేవా సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి న్యాయ సేవాధికార సంస్థలు పని చేస్తున్నప్పటికిని క్రిమినల్ కేసుల విషయంలో పేదలకు సత్వర న్యాయం జరగటం లేదనే తలంపుతో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సత్వర న్యాయం దొరక్క, ఎవరూ లేక బెయిల్ కొరకు దరఖాస్తు సైతం చేసుకోలేని క్రిమినల్ కేసుల్లో పేదవారు లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా దరఖాస్తు చేసుకుంటే లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లో నియమితులైన అధికారులు కేసులు ఉచితంగా వాదిస్తారని తెలిపారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ నవీన్ రావు మాట్లాడుతూ నేరారోపణ తో జైల్లో మగ్గుతూ కనీసం న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని నిరుపేదలకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు 16 జిల్లాల్లో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు ప్రారంభించుకోవడం శుభపరిణామని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు జడ్జీ జస్టిస్ డీ. రాజేష్ బాబు మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఉచితంగా కేసులు వాదిస్తున్నప్పటికి వారికి ఇతరత్రా పనులు సైతం ఉన్నందున క్రిమినల్ కేసులు చాలా ఆలస్యం అవుతున్నందున జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాలతో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా 16 కోర్టుల్లో నేడు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రారంభించుకోగా అందులో నాగర్ కర్నూల్ ఉండటం సంతోషకరమైన విషయమన్నారు. సీనియర్ న్యాయవాది అయిన మధుసూదన్ రావు ను ప్రధాన లీగల్ హెయిర్ కౌన్సిల్ గాను మరో న్యాయవాది శ్రీరామ్ ఆర్య ను డిప్యూటీ లీగల్ హెయిర్ గా నియమించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధాన లీగల్ హెయిర్ కౌన్సిల్ కు నెలకు రూ. 75 వేల పారితోషికం, డిప్యూటీ లీగల్ కౌన్సిల్ కు రూ. 50 వేల పారితోషికం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాణ్యత తో కూడిన న్యాయం చేసేందుకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ప్రతిరోజు కోర్టుకు వచ్చి ఇతర కేసులు తీసుకోకుండా కేవలం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కేసులు మాత్రమే తీసుకొని చట్టాలను బాగా ఆకళింపు చేసుకొని పేద కక్షిదారులకు న్యాయం చేకూర్చాలని కోరారు. కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జీ కుమార స్వామి, నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుప్తా, జిల్లా పోక్సో న్యాయ మూర్తి జస్టిస్ స్వరూప, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ ప్రధాన లీగల్ హెయిర్ కౌన్సిల్ మధుసూదన్ రావు, బార్ కౌన్సిల్ మెంబర్లు సైతం మాట్లాడారు. అడ్వకెట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

నవతలంగాణ - ధరూర్
జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు కేంద్ర ,రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలులోకి తేవాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం న్యూఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద తెలంగాణమాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అవినీతి, అక్రమాలు, భూకబ్జా లపై వార్తలు రాసే వర్కింగ్ జర్నలిస్టులపై అక్రమార్కులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం మహారాష్ట్ర ప్రభుత్వం 2017 లోనే చట్టాన్ని రూపొందించి అమలు చేస్తుందని అలాంటి చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసి వర్కింగ్ జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల రక్షణ కోసం ప్రజా ప్రతినిధులు పార్లమెంటులో మాట్లాడలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు రఘుపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్, రాష్ట్ర కార్యదర్శి అంకగళ్ల కరుణాకర్, రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు అశోక్, సీనయ్య, రవికుమార్, నరసింహ, ఉపేందర్ , రాములు, సుమన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో వికలాంగులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్

నవతెలంగాణ - కందనూలు
రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్షం చేసిందని, ఎన్.పి.ఆర్.డి. నాగర్ కర్నూలు జిల్లా జిల్లా కమిటీ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్.పిఆర్ డి వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2,90,396 వార్షిక బడ్జెట్లో రెవెన్యూ వ్యయం 2,11,685 కోట్లు ప్రతిపాదించింది.రెవెన్యూ వ్యయంలో 2016 ఆర్.పిడి. చట్టం ప్రకారం 5 శాతం నిధులు అంటే 10,584.25 కోట్లు కేటాయించాలి. గత సంవత్సరం 89 కోట్లు మాత్రమే కేటాయించింది. కానీ ఈ బడ్జెట్లో 20 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం కోసం ఎందుకు నిధులు కేటాయించలేదని విమర్శించారు. అంటిజంతో 5 లక్షల మంది చిన్నారులు బాధపడుతున్నారు. వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా క్లియర్ ఇంప్లాంటేషన్ ఆపరేషన్స్ చేస్తున్నామని చెప్పుతున్నారు. కానీ ఈ బడ్జెట్లో నిధులు మాత్రం కేటాయించలేదు. మానసిక వికలాంగుల సంరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు లేదని అన్నారు. 44.12 లక్షల మందికి ఆసరా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కేవలం 12,000 కోట్లు కేటాయించింది.ఈ సంవత్సరం మంజూరు చేసిన 8,96,592 పెన్షన్ లకు ఈ బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదు. ఆసరా పెన్షన్లు లబ్ధిదారుల సంఖ్య పెంచిన ప్రభుత్వం బడ్జెట్లో నిధులను ఎందుకు ఇవ్వలేదు. మహిళా, శిశు సంక్షేమ శాఖకు 1,231 కోట్లు మాత్రమే కేటాయించింది. అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించి వికలాంగుల సంక్షేమం కోసం మాత్రం పైసా కేటాయించలేదు. వికలాంగుల వివాహ ప్రోత్సాహకం, స్వయం ఉపాధి రుణాల కోసం, పరికరాల కోసం ఎందుకు నిధులు కేటాయించలేదు. అన్ని శాఖలో ఉద్యోగ నియామకాలు చేస్తున్న ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ శాఖలో ఉద్యోగ నియామకాల గురించి బడ్జెట్లో ఎందుకు పెట్టలేదు. పౌష్టిక ఆహారం అందించడమే మా లక్ష్యమని చెప్పిన ప్రభుత్వ%శీ% బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు, వారి సహాయకులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని 2016 ఆర్.పిడి చట్టంలో ఉన్నప్పటికి ఈ బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేదు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ 10,000 లకు పెంచేందుకు అవసరమైన నిధులు బడ్జెట్ లో కేటాయివులు పెంచాలని ఎన్.పి.ఆర్.డి డిమాండ్ చేస్తుంది.2016 ఆర్.పిడి. చట్టం అమలు కోసం ఎలాంటి నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించలేదు. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అంకెల గారడీ మాటలతో వికలాంగులను మోసం చేయడానికి కంకణం కట్టుకుంది. బడ్జెట్ సవరించి వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలని ఎన్.పిఆర్.డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

కృష్ణ - మాగనూరు మధ్య కొత్త రైల్వే లైన్‌ను పరిశీలించిన రైల్వే సేఫ్టీ అధికారులు



నవతెలంగాణ -కృష్ణ
తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు భాగాలైన మహబూబ్ నగర్-మునిరాబాద్ స్టేషన్లో రైల్వే లైన్ సేవలను విస్తరించాలని దక్షిణ మధ్య రైల్వే దేవరకద్ర నుంచి కృష్ణ వరకు 66 కిలోమీటర్ల కొత్త బ్రాడ్ గేజ్ లైన్‌లను 2011 - 12వ సంవత్సరంలో ప్రారంభించి నేటికీ పూర్తి చేసుకుంది. దేవరకద్ర నుండి మాగనూరు వరకు 2022 పూర్తయింది, ప్రస్తుతం మాగనూరు నుంచి కృష్ణ వరకు 10 కిలోమీటర్ల కొత్త బ్రాడ్ గేజ్ నాన్ ఎలక్ట్రిక్ ఫైడ్ మెయిన్ లైన్ అన్ని విధాలుగా పూర్తయింది. సోమవారం కమిషనర్ రైల్వే సేఫ్టీ అధికారులు కృష్ణ రైల్వే స్టేషన్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కృష్ణ నుంచి మక్తల్ వరకు ట్రయల్ రన్ ప్రారంభించి కృష్ణా -మాగనూరు మధ్య 10 కిలోమీటర్ల బ్రాడ్ గేజ్ లైను పరిశీలించారు. అదేవిధంగా ఈ రైల్వే సేవలను తక్షణమే ప్రజలకు అమలులోకి వచ్చేలా రైల్వే మేనేజర్‌కు అన్నివిధాల పత్రాలు అందించి ప్యాసింజర్ రైలు సేవలను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. రద్దయిన అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని మండల అఖిలపక్ష నాయకులు డివిజనల్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సీఆర్ఎస్ ప్రణజీవ్ సక్సేనా, సికింద్రాబాద్ డీఆర్ఎం శరత్ చంద్రయ్య, గుంతకల్ డీఆర్ఎం వెంకట్రాంరెడ్డి, జోనల్ అధికారులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ- గట్టు
మండలంలోని అంతంపల్లిలో కంటి వెలుగు కార్యక్రమం గత ఆరు రోజుల నుంచి నిర్వహించారు. రోజూ ఓపీ 200మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీహెచ్ హుస్సేన్ తెలిపారు. రీడింగ్ అద్దాలు 13 మందికి అందజేశారు. 16 మందికి ఆర్డర్ పంపినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్. శశికళ హెల్త్ సూపర్వైజర్ మక్బుద్, ఆశ వర్కర్లు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ..

- ఏం బాల నరసింహ సీపీఐ జిల్లా కార్యదర్శి



నవతెలంగాణ - కందనూలు
శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు 2023-24 సంవత్సరానికి రెండు లక్షల 90 వేల 396 కోట్లతో ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడి తప్పా వాస్తవంగా ఖర్చు చేసే బడ్జెట్ కాదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ అన్నారు. ఈ బడ్జెట్లో అప్పుల ద్వారా సేకరించేది రూ.46 వేల 317 కోట్లు కేంద్రం నుంచి వచ్చు నిధులు రూ.41 239 కోట్లు రాబడి రూ.22, 801 అనే అంచనాలతో రూపొందించి ప్రజలను మో సం చేయడం తప్ప ఖర్చు చేయడానికి అవకాశం లేనటువంటి బడ్జెట్ అని పేర్కొన్నారు. నాగర్కర్నూల్ జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ పాలి టెక్నికల్ కళాశాల అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతంలో లభించూ ముడి పదా ర్థాలను ఉపయోగించుకొని పరిశ్రమల ఏర్పాటు చేస్తారన్న ఆశ నిరాశే మిగిల్చి చిందన్నారు. జిల్లాలోని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయుటకు నిధులు ఇవ్వకపోవడం పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం60 శాతం పూర్తయిందని పేర్కొన్నారు. గాని ఎంత కాలా నికి పూర్తి చేస్తామని స్పష్టమైన ప్రకటన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జె ట్లో ఈ సంవత్సరం నియోజకవర్గానికి 2,000 మందికి సొంత స్థలంలో ఇం డ్లు నిర్మించుకుంటే మూడు లక్షలు ఇస్తామని ప్రకటించడం ప్రజ లను తీవ్రం గా వంచించడమే అన్నారు. ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్లు పెంచడానికి అవసరమైనటువంటి నిధులను కేటాయించకుండా అన్ని వర్గాల ప్రజలను తీవ్రంగా మభ్యపెట్టె బడ్జెట్ అని విమర్శించారు .

ఉమామహేశ్వర క్షేత్రానికి విరాళం

- రూ. 24 లక్షల 15 వేలు విలువ గల వెండి తొడుగు వితరణ
- ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్
శ్రీశైల ఉత్తర ద్వారంగా ప్రసిద్ధిగాంచిన ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధిని చూసిన అచ్చంపేట నివాసి కర్ణస్వామి కూతురు, అల్లుడు హైదరాబాద్ నివాసి జూలూరి శ్రీనివాసులు ధర్మపత్ని సరిత వీరి కూతురు రిషిక, కుమారుడు సంతోష్ కుమార్ మహిమాన్వితమైన స్వామి వారి గర్భగుడి ద్వారానికి వెండి తొగుడులను బహుకరించారు. ఇట్టి వెండి తొడుగులను 28 కిలోల బరువుతో దాదాపు రూ. 25 లక్షల 15 వేలతో చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో శ్రీనివాసులుతో పాటు పాలకమండలి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - మక్తల్
తెలంగాణ ఎరుకల సంఘం నారాయణపేట జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణకు చేసిన నారాయణపేట జిల్లా పరిషత్ చైర్మన్ వనజ ఆంజనేయులు గౌడ్ చేతుల మీదుగా 2023వ తెలంగాణ ఎరుకల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నారాయణపేట జిల్లా అధ్యక్షుడు పాతపల్లి నరసింహ జిల్లా ఉపాధ్యక్షుడు మక్తల్ కౌన్సిలర్ మొగులప్ప, నారాయణపేట రామకృష్ణ , వెంకటయ్య కరణ , వెంకటయ్య , రవి, భీమేష్ నారాయణపేట , జిల్లా ఎరుకల సంఘం పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్ : బీఎస్పీ

ధరూర్ : జోగులాంబ గద్వాల్ ప్రజలకు ఆశాజనకం లేని బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని బహుజన సమాజ పార్టీ గద్వాల్ నియో జకవర్గం అధ్యక్షుడు బలిగేరా రాజు అన్నారు, సోమవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీకి రూ.1,463 కోట్లు, వైద్య రంగానికి రూ.12,161 కోట్ల నిధులను కేటాయిం చడం ఎంతవరకు సమంజసం అన్నారు. బీసీ, ఎస్టీ సంక్షేమంకు తక్కువ బడ్జెట్ కేటాయించారన్నారు. మహిళా వర్సిటీల కోసం చాలా తక్కువ మొత్తంలో వంద కోట్లు కేటాయించి మహిళా యూనివర్సిటీల ప్రాధాన్యతను తగ్గిం చడం జరిగిందని పేర్కొన్నారు. పరిశ్రమలకోసం కేవలం రూ.4000 కోట్ల నిధులు కేటాయించాలని.. ఇది నిరుపేదలకు ఉపయోగపడని బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గం ట్రెజరర్ వెంకటేష్ నాయక్, సవరన్న తదితరులు పాల్గొన్నారు.

వర్మీ కంపోస్ట్ తయారీపై శిక్షణ

బిజినేపల్లి: మండలంలో గంగారంలో వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీపై గిరిజన రైతులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో గిరిజన ఉప పథకంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కేవీకే పాలెం డాక్టర్ టీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, తయారీకి కావలసిన పంట అవశేషాలు, వ్యవసాయ సేంద్రీయ ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ పాల్గొని ఎరువుల తయారీ ప్రాముఖ్యతను గ్రామీణ రైతులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రతినిధి సుధాకర్, రజిత విస్తరణ అధికారి ఫరీద్, 52 మంది గిరిజన రైతులు పాల్గొన్నారు.